
మాదిరెడ్డి సులోచన

# జమునమ్మ చరిత్ర

ఆ రోజు ఏనుగు యెక్కినంత సంబరం గా వుంది బాలకృష్ణకు. తన మంచిదో, చెడ్డదో అయిదెకరాల కొం( వచ్చింది. దాన్ని తన అభిరుచులకు అను? ణంగా తీర్చిదిద్దుకుంటాడు. తనకెన్నో వూహ లున్నా, అమల్లో పెట్టటానికి అధికార



లేదు. పొలమంతా తండ్రిపేర వుండేది తండ్రి ఆరోగ్యం పాడయిపోవటంతో ముగ్గురు కొడుకులకు మూడు అయిదుల పదిహే నెకరాలిచ్చి, తనకు మూడెకరాలుంచ కున్నాడు. తన తదనంతరం కొడుకులక తలొక యెకరం అని వ్రాసాడు రామయ్య.

చెఱువు క్రింద అర ఎకరం తరి పొలం వుంటే అది పెద్ద కొడుక్కి ఇచ్చాడు.

"చూడండిరా, ఆ అర యెకరం నా స్వార్జితం. అదు తెలిసీ తెలియక అయిదు గురు పిల్లలను కన్నాడు. అది ఆడికిస్తాను" అన్నాడు.

మిగిలిన ఇద్దరు కోడండ్లు మూతులు తిప్పినా, తండ్రికి కొడుకంటే సానుభూతి వుంది. ధాన్ని తమ భర్తలు ఎదురించరని తెలుసు.

బాలకృష్ణ భార్య వరాలు భర్త ఇంట్లోకి రాగానే మూతి మూడు వంకర్లు తిప్పింది.

"మీ నాయనకు అదేం యిదయ్యా! రేపు మనకు పిల్లలు పుట్టరా? ఖర్చులుండవా? కంయిమంది.

"ఊర్కోయే! చూడు నాలుగేండ్లలో అర యెకరం కాదు అయిదెకరాలు సంపా యించుకుంటాము."

"ఆ(....సంపాయించుకుంటము. దేవుడు యెదురుపడి వందరూపాయలవి ఓ వంద నోట్లు యిస్తానన్నాడా ఏం?" వెటకారం చేసింది.

"వరాలూ! మీ వూరిలో అంతా యిసుక కదే. అది నీ బుర్రలో దూరింది. దేవుడు యెక్కడో లేడే. మన కండ్లలో వున్నాడు" అన్నాడు. చింకిచాపపై వెల్లికిలా పడుకు న్నాడు. అతని భవిష్యత్తు అంతా బంగారు బాటలా కనిపిస్తుంది.

వరాలు అన్న రాఘవులు వచ్చాడు.

"బాలయ్య బావా! పట్నం వస్తావే! ఫ్యాక్టరీలలో దినానికి అయిదు, ఆరు దొరుకు తున్నాయంట. ఓ యాడాది జేస్తే పర్మినెంటు అయితదట" అన్నాడు రాఘవులు.

"ఆర్నెల్ల క్రితమయితే వచ్చేటోడని బావా! ఇప్పుడు రాను. నాకు అయిదెకరాల పొలం వుంది. ఇంకొకరి చేతి క్రింద పని చేయటం ఏమిటి?" అన్నాడు సగర్వంగా.

"అయిదు లక్షలున్నట్టు నీల్గుడు చూడు అన్నా" వరాలు ఉరిగిలా పంటింటినుండి వచ్చింది బయటికి.

"వరాలూ! నువ్వుండు కాసేపు. బాలయ్యా రెడ్డిగారికి పొలం తక్కువా కొడుకును కొలు

వులో పెట్టిండు” రాఘవులు అడిగాడు.


“చూడు బావా! వాళ్ళు జీతగా పై ఆధారపడ్డవారు. మనము సయాన క పడ తాము” లేచి కూర్చున్నాడు.

“నీ దగ్గర మిగిలిన రెండు దున్నపోతులతో, ఆయిదెకరాల పొలంతో ఏ పని చెయ్యలేవు బాలయ్యా!”

“చూడు బావా! పన్నెండుకు కూలి బతుక్కి ఈదు స్తవు! ప్రభుత్వం అప్పిస్తుంది. ఆ అప్పుతో బావి త్రవ్వుతాను. పాతాళ గంగను పైకి రప్పిస్తాను. ఒక్క యెకరం మాత్రం వరి ఏస్తాను. ఒక యకరంలో నా కోసం చిన్న పూరిల్లు, పూలు వేసుకుంటాను. మిగతా మూడెకరాలలో కూరగాయలు పండిస్తాను. ఓ చిన్న బండీ కొంటాను.”

“చెప్పుకోవటానికి బాగున్నాయి పని చేయడానికి కష్టంగా వున్నాయి. వస్తాను వరాలు....” రాఘవులు వెళ్ళిపోయాడు.

వరాలు దిగులుగా చూస్తూ గది గుమ్మంలో నిల్చుంది. ఇద్దరు బావలకు ఇల్లు వదిలేసి, ధాన్యం కొట్టు తీసుకున్నాడు బాలకృష్ణ. వాళ్ల తాత కాలము నాడు గింజలు బాగా పండితే అందులో పోసేవారట.



“వరం... ఓయ్ వరాలూ!” బాలకృష్ణ పిలిచాడు.

“ఏమిటే! ఇంకా కోపమేనా? ఇట్లారా!” అన్నాడు. విసురుగా పోబోయి, భర్త కళ్ళల్లోని ఆదరణకు కరిగిపోయి, తలుపు చేరవేసి వచ్చి భర్త దగ్గర కూర్చుంది వరాలు.

“నేను చెప్పింది వినిపించిందా?” ఆమె నడుముకు చేయి చుట్టి అడిగాడు బాలకృష్ణ.

“ఊఁ!” అన్నది.

“అక్కడికి వెళ్ళి, చాలీచాలని జీతాలతో యెలా బ్రతుకుతాం. రేపే అప్పుకోసం అప్లికేషన్ పెడతాను” అన్నాడు.

“మనకు దొరుకుతుందా?”

“పిచ్చిదానివి వరాలు ప్రభుత్వం ఇలాంటి సదుపాయాలు చేసిందే మనలాంటోల్ల కోసం”అన్నాడు ఆమె బుగ్గ చుంబిస్తూ.

“ఛీ ...పో....” లేచిపోయింది వరాలు. కండబలం, గుండెబలం కల తన భర్త వుండగా తనకేం భయం అనుకుంది. అతనికి చిట్లులువలు తెచ్చిపెట్టింది.

అతను ఉలవలు తిని, మంచినీళ్ళు తాగాడు.

“అట్లా కరణంగారి దగ్గరకి వెళ్ళి వివరాలు తెలుసుకువస్తాను” అని లేచి దండెం మీది చొక్కాతీసి తొడుక్కుని బయటికి వెళ్ళాడు.

వరాలు పొయ్యిమీద యెసరు పెట్టింది. భర్త చూపిన స్వర్గం చూస్తూ నిలబడిపోయింది. ఎంత హాయి! ఎంత బాగుంది తన వ్యవసాయం! తను పూలుతెంపి అమ్మి ఇల్లు గడుపుతుంది. భర్తను ఒక్కపైసా అడగదు. అతను తెచ్చిన డబ్బు అంతా జమ చేసి మొదట ఎడ్లు కొంటారు. తరువాత ఓ గేదెను కొంటారు, అలా అలల్లాలేచి, పడుతున్నాయి ఆమె ఆలోచనలు. ఆమె ఊహలలో ఊయలలూగుతూ, ఇల్లుకట్టింది, పంపుసెట్టు పెట్టింది. యెన్నో....యెన్నో!

బాలకృష్ణ కరణంగారు వేసిన ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పినా, ఏదో నానుస్తాడు.

“తీసుకున్నవాళ్ళు కిస్తులు కట్టటంలేదుట. ప్రభుత్వం కొత్త రుణాలు యివ్వటం లేదు” అన్నాడు.

బాలకృష్ణ బేజారయి బయటికి వచ్చాడు. కరణంగారి గుమస్తా ముసి, ముసిగా నవ్వాడు.

“బాలకృష్ణా! కండబలం, గుండెబలమే కాదు. బుద్ధిబలం వుండాలి. ఓ వందరూపాయలు కర్ణంచేతిలో బెట్టు, అన్నీ సాఫీగా సాగుతాయి” సలహా ఇచ్చాడు.

“లంచమా?”

“కాదు లాంఛనము.” అన్నాడు బీడీ కాలుస్తూ. లాభంలేదని, దాచిపెట్టుకున్న వంద రూపాయలు కర్ణానికిచ్చాడు. అతని అప్లికేషన్‌తోపాటు, కర్ణంగారు కూడా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ దగ్గరకు వచ్చాడు.

“ఊఁ!....ఓ దో సౌరుపియా కావాలి...” అన్నాడు.

బాలకృష్ణ తెల్లబోయాడు.

“మీకు సర్కారొల్లు జీతం ఇయ్యరా అయ్యగారూ?” అమాయకంగా అడిగాడు. నిండుకుండ బ్రద్దలయినట్టు నవ్వారు ఇద్దరూ.

“ఏ కాలం వాడయ్యా?” అన్నాడు ఇన్‌స్పెక్టర్.


“అయ్యా! ఇన్నాళ్ళు అయ్యచాటున బ్రతికాడు. వెర్రిబాగుల వాడు. మొదటి కిస్తు రాగానే మీ లాంఛనం తీసుకుందురుగాని” కరణం సర్దిచెప్పాడు ఇన్‌స్పెక్టరుకు.

“ఏమయ్యా! మొదటి కిస్తు రాగానే నా కిస్తావా?” రె.ఇన్‌స్పెక్టర్ అడిగాడు.

“అది కాదండీ, ఈ కిస్తులేమిటి?” ఆశ్చర్యంగా అడిగాడు బాలకృష్ణ.

“ఓ....అది తెలియదా? ఇదిగో బాబూ నీకు బాయి త్రవ్వకానికి మూడువేలు మంజూరు అవుతే, వెయ్యి ఒకసారి, మరో వెయ్యి ఇంకోసారి, ఆఖరు కిస్తు మరోవెయ్యి ఇస్తారు” అన్నాడు.

బాలకృష్ణకు ఆ విషయము బొత్తిగా గిట్టలేదు. అంతా వొక్కసారి స్తే వీళ్ళ సొమ్మేంపోయింది?




"తొందరగా చెప్పు బాలయ్యా" కరణం అడిగాడు.

"చెప్పటానికేముందండి? మీ ఇష్టం" అన్నాడు. ఎంత ఉత్సాహంగా వెళ్ళాడో అంత నీరసంగా తిరిగివచ్చాడు. భార్యముందు బయట పడకూడదని నిబ్బరంగా వున్నాడు.

మర్నాడు మరో యాభయి రూపాయలు ఖర్చుపెట్టి భూగర్భ శాస్త్రజ్ఞుడిని తీసుకు వచ్చాడు. అతడు నీళ్ళు పడతాయన్నచోట కాసింత త్రవ్వాడు. ఆ భాగం చూచుకొనే మురిసిపోయాడు. అక్కడ బావి త్రవ్వినట్టు నీళ్ల పడి, తనపంట మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని కలకన్నాడు.

తెల్లవారి వెళ్లే సరికి త్రవ్వినంత దూరం పూడుకుపోయింది. అది పల్లంలో వుందని మరిచిపోయాడు.

ఈ సారంటే పోయింది. ఇకముందు ఒకే తడవ త్రవ్వుతాను, అనుకున్నాడు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన లాంచనాలు పోను, తిరిగిన ఖర్చులు మినహాయించగా మిగిలింది అయిదువందల రూపాయలు. వెయ్యి రూపాయలు అప్పు తీసుకుంటే సగం ఖర్చుపెట్టాలన్న సత్యం తెలిసేసరికి అతని నవనాడులు క్రుంగిపోయాయి. ఇది మొదటి సారి కాబట్టి అంతఖర్చు అయింది. రెండవ వాయిదాకు అంత ఇవ్వవలసి వుండదు అనుకుని కరిగిపోతున్న ఆశను అదిమిపట్టి రంగం లోకి దిగాడు.

అట్టడుగున్న వారి ఓట్లు పడాలని మంచి, చెడులు ఆలోచించక పెంచిన కూలి, బాలకృష్ణను బావిలోకి త్రోసింది. భార్యాభర్తలు కూలీలతోపాటు పనిచేస్తే గజం బావితెగింది అంతకే మురిసిపోయారా దంపతులు.

"మనము బావి త్రవ్వగలమా?" వరాలు అడిగింది.

"నీకు అనుమాన మెందుకు వచ్చింది? పె శాళ గంగమ్మను ప్రసన్నం చేసుకుంటానో లేదో చూడు" అమె నెత్తిపై మొట్టాడు.

భార్యాభర్తలు కలల్లో తేలిపోయి ఆ చింకి చాపనే పట్టుపరుపుగా భావించి, ఆనందంగా గడిపారా రాత్రి.

మళ్ళీ ఆఫీసులచుట్టూ ప్రదక్షిణ మొదలు అయింది. దేవుడికయినా ఒకసారి పూజా ద్రవ్యాలు మరిచి పోవచ్చుగాని, ఆఫీసుల్లో ఆఫీసర్ల దగ్గరనుండి గుమస్తాలకు ఎక్కడి కక్కడే పరగడుపు. ఎప్పటికప్పుడు కొత్త. బాలకృష్ణకు చికాకు కలిగింది. యీసారి లంచాలు ఇవ్వనుగాక ఇవ్వను అని భీష్మ ప్రతిజ్ఞ చేసాడు.

ఫలితం? రెండవ వాయిదా రావటానికి చాల ఆలశ్యం అయింది. త్రవ్విన వాక మీటరులోతు ఇసుకతో, చెత్తా చెదారంతో పూడుకుపోయింది. రెవిన్యూ యిన్స్పెక్టర్ని చూచినప్పుడు బాలకృష్ణ తడబడ్డాడు.

"ఏమయ్యిందయ్యా?"

"బావి పూడుకుపోయింది. మీ రొచ్చి చూసినా అక్కడేం ఉండదు సర్," అతను చిన్నగా నవ్వాడు.

"అభయతారకంగా ఓ మాట చెబుతాను వింటావా? యెనిమిదివందలిస్తాను. అలాగే నువ్వు రెండు మీటర్ల లోతు త్రవ్వినట్టు రిపోర్టు రాసి పైకి పంపాను కదా. ఈ సారి జాగ్రత్తగా త్రవ్వు" అన్నాడు.

ఆశయాన్ని ఆశ జయించింది. రెండు వందల లాంఛనం ఇచ్చి డబ్బు తెచ్చాడు. అతను డబ్బు తెచ్చేలోపల కూలి మళ్ళీ పెరిగింది. పురుషులకు రూపాయన్నర, స్త్రీలకు రూపాయి కూలి పెరిగింది. ఈ తిరుగుడుకు చేసిన అప్పుకు రెండు వందలు పోయాయి. మరో రెండువందలు తిండిగింజలు కొన్నారు.

"నాలుగు వందలు మట్టిపాలుచేస్తే యెలా గండీ? మరో వెయ్యి యెక్కడైనా అప్పు తెస్తే అప్పుడు ఆలోచించవచ్చు." అన్నది.

"అప్పు? అప్పెవరిస్తారే?" అన్నాడు.

"మా అన్న పట్నంలో ఓవర్ టైమ్లుచేసి చిట్టి కట్టాడంట. అడిగితే ఇవ్వడా?" అన్నది వరాలు.

"వద్దు! ఈ పరిస్థితి యెప్పుడూ ఇట్లనే ఉంటదా." ఆలోచిస్తూ.

"మరి బావి?"

"ఆఖరుకిస్తూ తెచ్చి త్రవ్వుకుందాం."

"త్రవ్వినట్టు సర్టిఫికెట్టు కావాలె కద." అన్నది వరాలు.

"ఇయ్యాల రేపు చేతులో డబ్బుంటే నేను బి. ఏ. పాసయ్యినట్టు సర్టిఫికెటు పుట్టించవచ్చునే." అన్నాడు.

అతను నాల్గు వందలలోకి మరో వంద రూపాయలు అప్పుచేసి గేదెను కొన్నాడు. రెండు పూటలా తిండికి కరువు లేదు.

ఈ సారి రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణకు తనే టీ తెప్పించాడు. కర్ణంగారింట్లో పండుగకు, చెంబెడు పాలు తీసుకెళ్ళి ఇస్తే బావి యెనిమిది గజాలలోతు తెగినట్టు ఒక ప్రక్కన నీటి ఊట కనిపించినట్టు సర్టిఫికెట్ ఇచ్చాడు.

"అబ్బా! గటికుడవోయ్! యెనిమిది గజాలు త్రవ్వావా? వచ్చి చూద్దామని ఉంది గాని, వీలవుతుందో లేదో. నెలాఖరురోజులు. పిల్లదాని పుట్టిన రోజట," అన్నాడు దిగులుగా ఇన్స్పెక్టర్.

బాలకృష్ణకు అర్థం అయింది, అతని ఆంతర్యం. పాలుపోస్తే వచ్చిన డబ్బులో నుండి ఓ యాభై రూపాయలు తీసి అతని చేతిలో పెట్టి, గుప్పెలి మూసాడు. అతని ముఖం ప్రసన్నం అయినా మొహమాట పడ్డాడు.

"పరవాలేదండి. పుట్టిన రోజు బాగా చెయ్యండి." అన్నాడు.

"ఇదిగో నీ బావి చూసినట్టు రిపోర్టు

వ్రాసాను. ఎల్లుండి వరకు నీ కిస్తు వస్తుంది బాలయ్యా," అన్నాడు ఆప్యాయంగా.

బాలయ్యకు లంచాల విలువ బాగా తెలిసి వచ్చింది. అవి ముడితే ఆఫీసులో యెంత గౌరవం దక్కుతుందోకూడా తెలిసివచ్చింది ఈసారి ధైర్యంగా ఇంటికి వచ్చాడు.

మూడోరోజు ఆఫీసుకు వెళ్ళేసరికి ఆఫీస ముందు జాతరలా ఉంది.

జీపు ఆగి ఉంది.

"సబ్ కలక్టెర్ వచ్చిండు బాలయ్యా," కర్ణం హడావుడిగా వచ్చాడు.

"అలాగా!" అన్నాడు బాలయ్య.

"నీ బావి యెన్ని గజాలు తెగింది. ఈసారి ఆయన టూర్‌లో బావులను తనఖీ చేస్తాడట" అన్నాడు కర్ణం.

"ఆఁ!" బాలకృష్ణ గుండెల్లో రాయి పడింది.

బావి సంగతి అటుంచి అక్కడ త్రవ్విన చిహ్నము కూడా లేదు. తనేం చూపుతాడు?

బావి త్రవ్వకపోవడానికి కారణం మీ వాళ్ళే. లంచాల కొలిచి, వాళ కిస్తులు అలశ్యంగా యిచ్చారంటే నమ్ముతాడా! వింటా మునిగాక చలేమిటి?

బాలకృష్ణ ఓ నిర్ణయానికి వచ్చాడు.

సబ్ కలెక్టర్ జీపులోనే బయలుదేరారు. ఒకరిద్దరి బావులు సగం సగం త్రవ్వినవి చూచి అయన మండిపడ్డాడు.

"అసలు ప్రభుత్వమిచ్చిన డబ్బు సద్వినియోగం చేయటం లేదు" అని కేకలేసాడు. బాలకృష్ణకు మండిపోతుంది.

కలెక్టరిలా తిన్నగా వచ్చి, డబ్బిచ్చిపోవద్దు! కర్ణంగారిని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ని వ్యాన్లని తడిపేసరికే వచ్చిన డబ్బు కాస్తా ఖర్చయిపోతుందని యెరగడా?

వీళ్ళకు బుద్ధి చెప్పాలి.

అతనికి తటుక్కున ఓ ఆలోచన వచ్చింది. అంతే కొండంత ధైర్యము వచ్చింది.

"బాలకృష్ణా! బావిలో తేమ వుందా?" కంగారుగా అడిగాడు కరణం.

"అయ్యో బాబూ! వుందని మీరు సర్టిఫై చేసారు. సద్బ్రాహ్మలు అబద్ధమాడతారా?" అన్నాడు వెటకారంగా.

బాలకృష్ణ బావి దగ్గరకు వచ్చారు.

"సార్... సార్.... అన్యాయం జరిగిపోయింది సార్... నా బావి సార్. రాత్రింబవళ్లు కష్టపడి త్రవ్విన బావి సార్. ఎవరో యెత్తుకు పోయారు. యెవరో యెత్తుకుపోయార్ సార్" బాలకృష్ణ పెద్దగా అరవటం మొదలు పెట్టాడు.

"ఏమిటి? వాట్ ఈజ్ దిస్?" సబ్ కలెక్టర్ అడిగాడు.

"ఏమో సార్! బావి యెత్తుకుపోయారు యెవరో అని ఏడుస్తున్నాడు."

"వ్వాట్ నాన్సెన్స్ యు ఆర్ స్పీకింగ్! అతను మెంటల్ పేషంటా? బావి ఏమిటి? యెత్తుకుపోవటం ఏమిటి?" సబ్‌కలెక్టర్ మండిపడ్డాడు.

"నిజంసార్! ఇక్కడే త్రవ్వాను. ఇదిగో కావాలంటే కర్ణంగారు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చూచి సర్టిఫై చేశారు" అతను కాగితాలు చూపాడు.

అయిదు నిముషాలు ఆ కాగితాల వంక చూచాడు. బాలకృష్ణ అన్నదాంట్లో తప్పేం లేదు. యెనిమిది గజాలు త్రవ్వినట్టు, పేస్కు పడ్డట్టు వ్రాసి వుంది. అది కాదనలేదు.

అయన ముఖాన చిన్నగా చిరునవ్వు వెలిసింది.



కర్ణంగారిని, ఇన్‌స్పెక్టరును పిలిచి సర్టిఫికెట్లు చూపించాడు. వాళ్ళిద్దరూ తేలు కుట్టిన దొంగల్లా ముఖం చూచుకున్నారు.

"మన్నించండి సార్!....ఆ పల్లెటూరి వెధవకు తెలివి తేటలు మీరిపోయాయి" అన్నారు పళ్ళు పట పట కొరుకుతూ.

"లేదు. మీలాంటివారు వాళ్ళనలా తయారు జేస్తున్నారు. లంచాలకు కూడా హద్దూ పద్దూ వుండాలి" అన్నాడు కోపంగా.

"అయ్యా...." అన్నా మనసులో తిట్టుకున్నారు ఇతను తీసుకోడా వేలకు వేలు, అని....

"కర్ణంగారూ! మీ సర్టిఫికెట్లు అబద్దం అయితే మీ కరణీకం వుండదన్న సంగతి మీకు తెలుసుకదా!"

"సార్!...."


"ఇప్పుడేమన్నా లాభం లేదు. నెల రోజులలో ఆ బావి అక్కడుండాలి. లేదా డబ్బు వాపసు రావాలి. లేదంటే మీ వుద్యోగాలకు ఉద్వాసన చెబుతారా!" అతను మండిపడ్డాడు.

బాలకృష్ణ తన పాచిక పారినందుకు సంతోషించాడు. తన దగ్గర తీసుకున్న డబ్బుకు రెట్టింపు ఖర్చుపెట్టి బావి త్రవ్వనీ అనుకున్నాడు కసిగా.

సబ్ కలెక్టర్, కరణం, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ జీపులో వెళ్ళిపోయారు.

"బాలకృష్ణా! భలేపని చేసావురా! భలేగా బుద్ధి చెప్పావు" యువకులు హర్షించారు.

"బాలయ్యా! గుండె అంటే నీదేరా!




నీలాంటి యువకులవల్లే దేశం నిలబడుతుందిరా" పెద్దవారు అభినందించారు.

ఆ రాత్రంతా సంబరాలతో సంతోషంగా ఇదే విషయం చర్చించుకుంటూ పంచరంగుల కలలుకంటూ గడిపారు అందరూ. నాలుగు రోజులనంతరం బాలకృష్ణకు నోటీసు వచ్చింది. ప్రభుత్వపు అప్పు కట్టాలి, లేదా బావి త్రవ్వాలని. నెల రోజులు గడువిచ్చారు. ఆ గడువులో బావి అక్కడ లేకపోతే పొలం జప్తు చేస్తామన్నారు.

అది విని బాలకృష్ణ తెల్లబోయాడు.

"ఇదేం విడ్డూరమండీ! నిన్న వాళ్ళను తిట్టిన సబ్ కలెక్టర్ ఈరోజు ఇట్లా పంపిండు" వరాలు ఆశ్చర్యపోయింది.

"వీళ్ళు వెళ్లి ఆయన స్థాయిలో లంచం ఇచ్చి వుంటాడు వరం. లంచాలను కూడా న్యాయబద్ధంగా, చట్టసమ్మతంగా అంగీకరిస్తుందేమో ప్రభుత్వం...." అన్నాడు.

బాలకృష్ణ నవనాడులూ కృంగిపోయాయి.

ఒకవైపు బంజరు భూమి.

రెండోవైపు ప్రసవానికి సిద్ధంగావున్న భార్య.

మూడోవైపు ప్రభుత్వపు అప్పు.

ఆ రోజు తెల్లవారుజామున లేచి వెళ్లి రెడ్డిగారు పౌల్‌ట్రీ పెట్టుకుంటానంటే యెకరము పొలం అమ్మి, ప్రభుత్వం అప్పుకట్టి, ఇంటికి తాళంపెట్టి, ఉన్న నాలుగు బొచ్చెలు సంచిలో వేసుకొని, భార్యను తీసుకొని పట్నం తయారు అయ్యాడు.

"ఏం చేద్దాం?" వరాలు దిగులుగా అడిగింది.

"ఏముంది? మీ అన్న ఫాక్టరీలో ఉద్యోగం దొరికితే చేస్తాను. లేకపోతే బంగళాలు కట్టే దగ్గర కూలి దొరుకుతుందట!" అన్నాడు.

బస్టాండులో మైకునుండి ఏదో రేడియో కార్యక్రమం వస్తోంది.

"భారతదేశం వ్యవసాయ ప్రాతిపదికపై ప్రగతి మార్గంలో పయనిస్తోంది. ప్రభుత్వం ఋణసౌకర్యాలు, సబ్ సిడీలు, ఎరువులిచ్చి రైతులను యెన్నో విధాలుగా ప్రోత్సహిస్తోంది. వ్యవసాయాభివృద్ధికి పాటుపడుతోంది. ఈ ప్రోత్సాహాన్ని రైతులు సద్వినియోగం...." వినలేను అన్నట్టు చెవులు మూసుకున్నాడు బాలకృష్ణ.

"అదిగో, పట్నం బస్సు ..." వరాలు లేచింది.

ఆశయాలు, ఉత్సాహం, స్వతంత్రం అన్నీ కట్టగట్టి ఊర్లోపడేసి, ఆశతో రెండు పొట్టలు రెండు పూటలా నింపుకోవాలన్న ఆశతో పట్నం బస్సు యెక్కారు బాలకృష్ణ, వరాలు. □

